## పోలీసు కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీసు యాక్ట్ అమలు -సీపీ డా॥అనురాధ

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈనెల 18 నుంచి మార్చి 4 వరకు సిటీ పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుందని సీపీ డా॥అనురాధ తెలిపారు. శనివారం అమె మాట్లాడుతూ 18 నుంచి మార్చి 4 వరకు ఉదయం 6 గంటల నుంచి సిటీ పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుందన్నారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు,ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దన్నారు. పై కార్యక్రమాలు నిర్వహించదలుచుకుంటే ముందుగా పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు,కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురి చేసే వారిపై చట్ట పరంగా చర్యలు తప్పవన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. డిజె సౌండ్ విని యోగంపై నిషేధాజ్ఞలు ఉన్నాయని నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## అక్రమంగా ఇసుక,మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం -హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్

**హుస్నాబాద్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండల వ్యాప్తంగా ఇసుక,నల్లమట్టి అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తోట మహేష్ అన్నారు.శనివారం రోజున ప్రభాత వార్తలో యధేచ్ఛగా అక్రమ మట్టి రవాణా అనే శీర్షికతో వార్త ప్రచురితంకాగా ఈ విషయంపై ఆయన స్పందించారు.మండలంలో ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడే వారు ఎవరైనా చూస్తూ ఊరుకోబోమని చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఇదివరకే అక్రమ ఇసుక రవాణా విషయంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్ సూచనలతో సిఐ ఎర్రల కిరణ్ సలహాలతో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకుని కేసులు నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.మండల వ్యాప్తంగా అక్రమంగా,ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి కార్యక్రమాలకు పాల్పడినా,పాల్పడినట్లు తెలిసినా 100కు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# జోగిపేటకు పూర్వవైభవం తీసుకొస్తాం!

**-పట్టణ ప్రజల సలహాల స్వీకరణ**
**-రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



జోగిపేట వాసవికళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహకు వినతులు అందచేస్తున్న దృశ్యం

**జోగిపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
ఘణమైన కీర్తిప్రతిష్ఠలు కలిగిన జోగిపేట పట్టణానికి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. శనివారంనాడు జోగిపేటలోని వాసవి, వెంకటేశ్వర ఫంక్షన్‌హాళ్లలో అందోలు-జోగిపేట మున్సిపాలిటీ అభివృద్ధికై పలు కుల సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంంగా ఆయన మాట్లాడుతూ గతంలో జోగిపేట ఉమ్మడి జిల్లాలోనే ప్రముఖ వ్యాపార కేంద్రంగా విరాజిల్లిందని, ప్రస్తుతం 161 జాతీయ రహదారి జోగిపేట ఆవలివైపునుంచి వెళ్లటంతో ఇక్కడ వ్యాపారం బాగా దెబ్బతిన్నదని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ పరస్థితుల్లో జోగిపేట మళ్లీ ప్రముఖ వ్యాపార కేంద్రంగా విరాజిల్లచేయాలనే తమ ప్రయత్నంలో భాగంగానే అందరి అభిప్రాయ సేకరణ చేస్తున్నామని, ఇందులో అన్ని అంశాలను పరిగణలలోకి తీసుకొని ముఖ్యమైన వాటిని అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. జోగిపేట అభివృద్ధికోసం ప్రధానంగా అజ్జమర్రికి రూ.80కోట్లతో వంతెన, రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా ప్రతి ఆదివారం ఏటి ఆవలివైపు నుంచి ఇరవై గ్రామాలకు మించిన రైతులు అంగడికి వస్తారని, తద్వారా ఇక్కడ వ్యాపారం పెరుగుతుందన్నారు. అలాగే జోగిపేట సరిహద్దులు అన్నాసాగర్ చౌరాస్త నుంచి సంగుపేట చౌరస్తా వరకు విస్తరించాలని, అందులో భాగంగానే అందోలు శివారులో నూతనంగా నర్సింగ్ కళాశాల, పెద్ద ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మాణం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే అందోలు చెరువును టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేస్తామని, ట్యాంక్‌బండ్‌లాగా తీర్చిదిద్ది బోటింగ్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇవే కాకుండా ఇంకా జోగిపేట పెద్దఎత్తున వ్యాపారం కేంద్రంగా అభివృద్ధి చేసేందుదకు ఉపయోగకరమైన అన్ని చర్యలను చేపడతామని ఆయన పేర్కొన్నారు. అందోలుకు తమ కుటుంబం ఎంతో రుణపడి ఉందని, అందుకని అందోలు అభివృద్ధికి అన్నివిధాలుగా ప్రయత్నిస్తామని తెలిపారు. గతంలో అందోలును ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దామని, సింగూరు కాలువ ద్వారా చెరువులను నింపామన్నారు. ఇలాంటి ప్రజోపయోగకరైమన పనులు జరిపించేందుకు తాము ఎల్లప్పుడు సిద్ధమని స్పష్ఠం చేశారు. ఈ సందర్భంగా జోగిపేటలోని వాసవి కళ్యాణమండపంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం వెంకటేశ్వర కళ్యాణ మండపంలో వివిధ కుల సంఘాల నాయకులు ఆయనను సన్మానించారు. అంతకుముందు అందోలులోని రంగనాథస్వామి ఆలయంలో కూడా మున్సిపాలిటీ అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయనవెంబడి జోగిపేటకు చెందిన కౌన్సిలర్లు రంగ సురేష్‌గప్త, సురెందర్‌గౌడ్, డాకూరి శంకర్, పట్లోల్ల రేఖా ప్రవీన్, హరిక్రిష్ణాగౌడ్, మాజీ కౌన్సిలర్ ప్రదీప్‌గౌడ్, మాజీ ఎంపిటిసి డాకూరి వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు కౌశికె రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్దనూర్‌లో అక్రమ కడీల తొలగింపు



ఎర్దనూరులో అక్రమంగా వేసిన కడీలను తొలగిస్తున్న రెవిన్యూ అధికారులు

**కంది, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
మండలంలోని ఎర్దనూర్‌లో సర్వే నంబర్ 338లో అక్రమంగా వేసిన కడీలను రెవిన్యూ అధికారులు శనివారం తొలగించారు. ఆర్ఐ రంగయ్య, సర్వేయర్ సంగీతలు మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నంబర్ 338లోని ప్రభుత్వ భూమిలో 5ఎకరాల 16 గుంటల భూమిని 2009లో అప్పటి ప్రభుత్వం ఇండ్ల నిర్మాణానికి కేటాయించినట్లు గుర్తు చేశారు. ఇండ్ల నిర్మాణానికి కేటాయించిన 2 ఎకరాల భూమిలో కొందరు అక్రమార్కులు కడీలు బిగించుకున్నారని, విషయం తెలుసుకుని అక్రమంగా వేసుకున్న కడీలను శుక్రవారం జెసిబి సహాయంతో తొలగించినట్లు పేర్కొన్నారు.

## కొల్చారం ఇంచార్జీ ఎంపిడివోగా లక్ష్మీనర్సింలు

**కొల్చారం,ఫిబ్రవరి 17.ప్రభాతవార్త:**
కొల్చారం ఇంచార్జీ ఎంపిడివోగా లక్ష్మినర్సింలు పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు.ఇక్కడ ఎంపిడివో గా పని చేసిన గణేశ్‌రెడ్డి సిద్దిపేట జిల్లా బదిలీ అయ్యారు. కొల్చారం ఎంపిడివో గా కృష్ణమూర్తిని జిల్లా ఉన్నత అధికారులు నియమించగా ఆయన అనివార్య కారణాల వల్ల ఇక్కడ చార్జీ తీసుకోలేక పోయారు.ఎంపిడివో స్థానం ఖాళీగా ఉండటంతో ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎంపిఓ లక్ష్మినర్సింలు కు ఇంచార్జీ ఎంపిడివో గా అదనపు బాధ్యతలు అప్పచెబుతు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

### పట్టా భూముల నుండి మొరం తీసినా..అనుమతులు పొందాలి

**కొల్చారం,ఫిబ్రవరి 17.ప్రభాతవార్త:**
కొల్చారం మండల పరిధిలోని అన్నిగ్రామాల రైతులకు తెలియజేయునది ఏమనగా తమ సొంత అవసరంల మేర రైతులు తమ పట్టా భూముల నుంచి మొరం తీసుకొనుటకు తాత్కాలిక అనుమతులు పొందుటకు తమ పట్టాదారు పాస్ పుస్తకం మరియు మొరం తీయాలనుకుంటే భూమికి సంబందించిన స్కెచ్ మ్యాప్ అప్‌లోడ్ చేసి వెబ్ సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ మెయిన్ తెలంగాణ గవర్నమెంట్ ఇన్ ద్వార దరఖాస్తు చేసుకొని తాత్కాలిక అనుమతి పొందిన తర్వాతనే మైనింగ్ చేయాలని కొల్చారం తహాశీల్దార్ గఫార్ మియా శనివారంఒక ప్రకటలో తెలిపారు.లేని ఎడల చట్టపరమైన చర్యలు తీసుకంటామని ఆయన అన్నారు

## హుస్నాబాద్‌లో ఎస్సి బాలుర కళాశాల వసతి గృహం మంజూరు చేయండి



వినతి పత్రం అందిస్తున్న జేరిపోతుల జనార్ధన్

**హుస్నాబాద్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త**
హుస్నాబాద్‌లో ఎస్సి బాలుర కళాశాల వసతి గృహాన్ని మంజూరు చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్,జిల్లా అధ్యక్షులు సంగెం మధులు శనివారం రోజున రాష్ట్ర షెడ్యూల్ కులాల కమిషనర్‌కు పేషీలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్‌లో ఎస్సి బాలుర కళాశాల వసతి గృహం లేక ఎస్సి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.హుస్నాబాద్‌లో 13 ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలు ఉన్నాయని ఆ కళాశాలల్లో సుమారు 350మంది విద్యార్థులు ఉన్నారని వారికి వసతి గృహం లేక బిసి,ఎస్టి హాస్టల్‌లలో సరిపడ సీట్లు లేక ప్రతీ రోజు దూర ప్రాంతాలనుండి ప్రయాణిస్తున్నారన్నారు.వసతి గృహానికి కావాల్సిన ప్రభుత్వం భవనం సిద్దంగా ఉందన్నారు.విద్యార్థుల బాదను దృష్టిలో పెట్టుకుని ఈవిషయంపై విచారణ జరిపి వసతి గృమాన్ని మంజూరు చేయాలన్నారు.

## అయోధ్యకు తరిలివెళ్లిన నర్సాపూర్ బిజెపి నాయకులు



నర్సాపూర్ నుండి అయోధ్యకు బయిలుదేరిన నర్సాపూర్ బిజెపి నాయకులకు జెండాఊపి బస్సును ప్రారంబించిన మురలీయాదవ్ తదితరులు

**నర్సాపూర్,ఫిబ్రవరి 17.ప్రభాతవార్త:**
అయోధ్యలో వెలిసిన శ్రీరామ మందిరంలోని బాలరాముని దర్శించుకోవడానికి శనివారం నర్సాపూర్ నియోజకవర్గ బిజెపి నాయకులు తరిలివెళ్లడం జరిగింది. ఈమేరకు నర్సాపూర్ నియోజకవర్గం నుండి సుమారు 250 మంది బిజెపి నాయకులు తరిలి వెళ్ళడం జరిగింది.నర్సాపూర్ నుండి బిజెపి నాయకులు అయోధ్య కుబయిలు దేరె సమయంలోఇక్కడి బిజెపి నాయకులు సెండ్ ఆప్ చేయడం జరిగింది.జై శ్రీరామ్, జై శ్రీరామ్ అంటు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తు బస్సుల్లో బయిలు దేరి వెళ్ళారు.ఈ బస్సును బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురలీయాదవ్ జెండా ఊపి బస్సును ప్రారంభించారు.అంతకు ముందు నర్సాపూర్ పట్టణంలో బిజెపి నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురలీయాదవ్,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గోడ రాజెందర్,నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ సతీస్‌యాదవ్, మాజీ సర్పంచ్ హన్మంతు వెంకటరమణారావు, పిల్లుట్ల సర్పంచ్ రవి,బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి,నర్సాపూర్ మండల బిజెపి అధ్యక్షులు నీలి నాగేశ్,హత్నూర మండల అధ్యక్షులు నాగప్రభుగౌడ్, వెల్దూర్థి మండల అధ్యక్షులు నర్సింలు,మండల అధ్యక్షులు దశరథ ,నర్సా పూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్,బిజెపి ప్రదాన కార్యదర్శులు, భూత్ అధ్యక్షులు,శక్తి కేంద్రం ఇంచార్జీలు,బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివోను కలిసిన గిరిజన నాయకులు

**అక్కన్నపేట,ఫిబ్రవరి17,ప్రభాతవార్త :** ఇటీవల అక్కన్నపేట మండల ప్రజా పరిషత్ అధికారిగా బాద్యతలు స్వీకరించిన బానోతు జయరాంనాయక్‌ను శనివారం గిరిజన సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతీ గ్రామాన్ని సందర్శించి ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు నునావత్ మోహన్‌నాయక్,భుక్య సుధాకర్,గుగులోతు కిషన్‌నాయక్,రాజునాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



ఎంపిడివోను మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన నాయకులు

# జాతర ఏర్పాట్లు ఎల్లలు దాటేలా నిర్వహించాలి

**-దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్**



జాతర ఏర్పట్లను పరిశీలిస్తున్న కమీషనర్ అనిల్ కుమార్

**పాపన్నపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
ఏడుపాయల పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాలను పురష్కరించుకుని నిర్వహించే మహా జాతర ఉత్సవాల ఏర్పాట్లు ఎల్లలు దాటేలా పకడ్బందీగా ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్ కుమార్ అన్నారు. మార్చి మాసంలో శివరాత్రి జాతర నేపద్యంలో శనివారం అనిల్‌కుమార్ ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కమీషనర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ భక్తులకు సరిపడా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సరిపడ టెంట్లు, భక్తుల కనులకు ఇంపుగా అనిపించేలా పరిసరాల పరిశుభ్రత, శౌచాలయాలు, తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు ఇబ్బందులు కల్గకుండా వాహనాల పార్కింగ్ నుంచి రాజగోపురం వరకు బ్యాటరీ ఆటోలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అభిషేక లడ్డు అమ్మడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ధర్మ దర్శనానికి అదనపు క్యూ లైన్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఆలయం వద్ద శాశ్వత వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఫిబ్రవరి మాసాంతం వరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో దేవాదయ ధర్మదాయ శాఖ ఈఈ మల్లికార్జున్, ఆర్‌డిఓ రాజేశ్వర్, ఆలయ చైర్మన్ బాలగౌడ్, ఈఓ మోహన్‌రెడ్డి, ధర్మకర్తలు వెంకటేశం, మనోహర్, మోహన్‌రావు, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్, లక్ష్మీనారాయణ, మాజీ ఐర్మన్‌లు పార్ష నర్సింలు గుప్త, నర్సింహాగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వరి పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):**
జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్, దౌలాపూర్ గ్రామాల్లో రైతులు సాగుచేస్తున్న వరి పంట పొలాలను సిద్దిపేట జిల్లా వ్యవసాయాధికారి ఏ. శివప్రసాద్ శనివారం మండల వ్యవసాయాధికారి వసంతరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు విత్తనాన్ని ఎంచుకునేటప్పుడు వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి విడుదల చేసిన వరి వంగడాల రకాలనే విత్తుకోవాలని సూచించారు. రైతులు అధిక దిగుబడులు సాధించాలనే తపనతో ప్రైవేట్ కంపెనీల విత్తనాలను విక్రయించి వాటి యొక్క నాణ్యత ప్రమాణాలు తెలియకుండానే విత్తుకోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా యాసంగి వరిసాగులో కాండం తొలిచే పురుగు ఉదృతి ఎక్కువగా ఉందని, దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని, దీనికి తోడు రైతులు అవగాహన లేకుండా పొలంలో నీటిని ఎల్లప్పుడూ ఉంచడం వల్ల సల్ఫైడ్ ఇంజూరి కలిగి వేరు వ్యవస్థ కుల్లిపోయి పంట ఎండిపోవడం జరిగిందని తెలిపారు. కాండం తొలుచు పురుగు నివారణకు రైతులు ఎకరాకు కార్బోఫిరాన్ 3జి గుళికలు 10 కిలోలు లేదా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు లేదా క్లోరాంట్రా నిలిప్రోల్ 0.4జి గుళికలు ఎకరానికి 4 కిలోలు 20 నుంచి 25 కిలోల ఇసుకలో కలిపి బురద పదునులో వేసుకోవాలని సూచించారు.

**జిల్లాలో 27వేల టన్నుల యూరియా నిల్వలు**



వరి పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

రైతులకు అందుబాటులో ప్రస్తుతం జిల్లాలోని వివిధ ఎరువుల దుకాణాల్లో సుమారు 27వేల టన్నుల యూరియా అందుబాటులో ఉందని, రైతులు యూరియా కొరకు ఎలాంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, రైతులు యూరియాను ఒకే దఫాగా ఎకరానికి ఒకటి నుండి రెండు బస్తాలు వేయకుండా మూడు దఫాలుగా యూరియాను వాడాలని సూచించారు. అదేవిధంగా రైతులు పిఎం కిసాన్ 16వ విడత డబ్బులు జమ కావాలంటే తప్పనిసరిగా రైతులందరూ ఈకెవైసి మరియు బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ లింక్ ఈనెల 21వ తేదీలోపు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నిండు అసెంబ్లీలో అబద్దాలా...!

**-ప్రాజెక్టు పూర్తయితే సాగునీరు ఎందుకివ్వలేరు...**
**-మాజీ మంత్రి కేటీఆర్ అసెంబ్లీలో హుస్నాబాద్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి**
**-బిఆర్ఎస్ నాయకులపై తీవ్రంగా మండిపడ్డ ప్రజా సంఘాల నాయకులు**



గౌరవెల్లి ప్రాజెక్టు కట్టపై నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

**అక్కన్నపేట,పిబ్రవరి17,ప్రభాతవార్త**
గడిచిన పదేళ్ళలో గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయకుండా కాలయాపన చేయడమే కాకుండా పూర్తి కాని ప్రాజెక్టును నిండు అసెంబ్లీలో పూర్తయిందని,అందులో నీళ్లు నింపామని మాజీ మంత్రులు కెటీఆర్,హరీష్‌రావులు అబద్ధం ఆడడం సిగ్గుచేటని ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు.శనివారం రోజున ప్రజా సంఘాల పిలుపు మేరకు కాంగ్రెస్,సిపిఐ నాయకులు ప్రాజెక్టును సందర్శించారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మించతలబెట్టిన ప్రాజెక్టు పనులను రీడిజైనింగ్ పేరుతో పదేళ్ల పూర్తి చేయకుండా కాలయాపన చేశారన్నారు.ఇదిలా ఉండగా గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయలేదని మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శించడాని తప్పుపట్టారు,బిసి బిడ్డ పొన్నం ప్రభాకర్ ఎదుగుదల చూడలేక ఆయనపై అనుచిత వాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు.సిద్దిపేటలో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని కలిపి అభివృద్దికి అడ్డుపడ్డారని ఈ ప్రాంతంపై అసెంబ్లీలో అబద్దాలు ఆడిన మాజీ మంత్రులు అసెంబ్లీలో ఈ ప్రాంత రైతులకు క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రాజెక్టును పూర్తి చేశామని అబద్దాలు ఆడుతున్న మీరు ఒక్కసారి వచ్చి పరిశీలించాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జెఏసి కోఆర్డినేటర్ మేకల వీరన్నయాదవ్, నాయకులు వడ్డెపల్లి మల్లేశం,జెఏసి కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి,ప్రజా సంఘాలు,కాంగ్రెస్ సిపిఐ నాయకులు కేడం లింగమూర్తి,జంగపల్లి ఐలయ్య, బంకచందుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దొంగల బీభత్సం....

**కొల్చారం,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:**
కొల్చారం మండల పరిధిలోని చిన్న గణపురం గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసి ఉన్న రెండు ఇండ్లలో చోరి నగదుతో పాటు బంగారు, వెండి ఆభరణాలను దొంగలించారు. గ్రామానికి చెందిన బాలయ్య, లక్ష్మీనారాయణ ఇండ్లలో నగదుతో పాటు బంగారం, వెండి దొంగలించి తీసుకెళ్లారు. బాలయ్య ఇంట్లో నుంచి రెండు పెట్టెలను గ్రామ శివారులో మెదక్,సంగారెడ్డి ప్రధాన రహదారి ప్రక్కన పంట పొలంలో వేసి పెట్టెలో ఉన్న నగదు, బంగారం వెండి తిసుకొని కాగితాలను అక్కడే ఉంచి పారిపోయారు. శనివారం సంఘటన స్థలాన్ని మెదక్ రూరల్ సిఐ కేశవులు, ఎస్ఐ మహ్మాద్ గౌడ్ పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



సంఘటన స్థలిని పరిశీలిస్తున్న సిఐ కేశవులు,ఎస్ఐ గౌస్

## రాయరావు చెరువును సందర్శించిన మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

**-చెరువు కట్టను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశం**



నర్సాపూర్‌లోని రాయరావు చెరువును సందర్శించి. కట్ట ను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, తదితరులు

**నర్సాపూర్,ఫిబ్రవరి 17.ప్రభాతవార్త:**
నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాయరావు చెరువును శనివారం నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన చెరవు కట్ట పై నాటిన మొక్కలను, పర్యాటకులకు సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన బేంచీలను. వ్యాయామానికి సంబందించిన పరికరాలను,పిల్లలు ఆడుకునే పరికరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్యక్రమంలో బాగంగా రాయరావు చెరువు కట్టను ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. అంతేగాక హరిత హారంలో బాగంగా నాటిన మొక్కలను జాగ్రత్తగా చూసుకొని రక్షించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కట్ట పై వచ్చె పిల్లలు ఆడుకునే పరికరాలను సరి చేయాలని ఆయన మున్సిఫల్ సిబ్బందిని ఆదేశించారు.ఈ సమయంలో మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ వెంట 3 వ వార్డు కౌన్సిలర్ దావూదఖాన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధికి పారిశ్రామిక వేత్తలు సహకారం అందించాలి

**-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**




ఔసమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
సమాజాభివృద్ధికి పారిశ్రామిక వేత్తల తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. శనివారం సంగారెడ్డిలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి సిఎస్ఆర్ నిధుల సేకరణపై అధికారులు, పరిశ్రమ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులను సేకరించాలని సంబంధిత అధికారులకు, పరిశ్రమ ప్రతినిధులకు సూచించారు. జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు వినియోగించేలా చూడాలన్నారు. సిఎస్ఆర్ నిధులను విద్యా, వైద్య సదుపాయాల కొరకు ఖర్చు చేస్తామన్నారు. వసతి గృహాలు, ఆసుపత్రులు, అదనపు తరగతి గదులు, విద్యా సంస్థలు, ఆసుపత్రుల్లో కావాల్సిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ కొరకు వినియోగించేలా చూడాలన్నారు. సిఎస్ఆర్ కింద ఇవ్వాల్సిన నిధులు, ఇప్పటి వరకు ఇచ్చిన నిధులు, ఇవ్వాల్సిన నిధులపై అధికారులు దృష్టిని సారించాలన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టరులు చంద్రశేఖర్, మాధురి, పరిశ్రమల శాఖ జిఎం, పల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శాఖాల అధికారులు, సిపిఓ, ఆయా పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఇన్స్పైర్ మనక్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన చేవెళ్ల విద్యార్థిని

మొయినాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

ఇన్స్పైర్ మనక్ రాష్ట్ర స్థాయి పోటీల ప్రదర్శనకు జూరి మెంబర్స్ ప్రొఫెసర్‌లు సురేష్, ఎన్ రఘునందన్ సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేషన్ శ్రీ సుబ్రత్ కుమార్ బరిక్ రాష్ట్ర స్థాయి పోటీలకు రంగారెడ్డి జిల్లాలోని మొత్తం 84 నమూనాలను పరి శీలించి 8 నమూనాలను ఎంపిక చేయడం జరిగింది. అందులో చేవెళ్ల పాఠశాల నుంచి రవాణా మరియు అవిష్కరణకు సంబంధించి మాన్సూర్ హెల్మెట్ అనే నమూనా ఎంపిక కావడం జరిగింది. ఈ హెల్మెట్ ద్విచక్రవాహనదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి సీతాలక్ష్మీ, ఆర్‌సివో శారదవేంకటేష్, ప్రిన్సిపాల్ రమాదేవి విద్యార్థి ఇ సాత్వికను మెంట్‌టీచర్ అనిత అభినందించడం జరిగింది. అలాగే రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయిని కూడా ఎంపిక కావాలని ప్రోత్సహించడం జరిగింది.

## నూతన ఎస్ఐకి ఘన సన్మానం



**కేశంపేట్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కుప్పగిరి లింగంను శనివారం బిఆర్ఎస్ నాయకులు మురళీ మోహన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట్ మండల యువనాయకులు నక్కగోపాల్ ఎండి జావేద్ శ్రీను రాములు కృష్ణయ్య గిరి ప్రవీణ్, శేఖర్, సాజిత్, కాజా పాషా, నాగేష్, లక్ష్మయ్య, మల్లేష్‌లు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తాగ్రేసరుడికి అశ్రునివాళి

### సతీష్‌నాయక్ గురుస్వామికి నివాళులర్పించిన భక్తులు



నందిగామలో గురుస్వామి సతీష్‌నాయర్‌కు నివాళులర్పిస్తున్న అయ్యప్ప భక్తులు గ్రామస్తులు

**నందిగామ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** భక్తిమార్గం ద్వారానే ముక్తిమార్గం లభిస్తుందని అచంచల దైవభక్తితో అయ్యప్ప స్వామిని ఆరాధిస్తూ ఆధ్యాత్మిక చింతన వైపు ప్రజలను మళ్లించి అందరి మనసులను చూరగొని భక్తుల పాలిట దేవుడైన గురుబ్రహ్మ శ్రీ సతీష్‌న్ నాయర్ గురు స్వామి మృతి చెందిన సమాచారం తెలిసిన నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయ పరిసర ప్రాంతాలు మూగబోయాయి. గురుస్వామి మృతితో తీవ్ర మనస్థాపానికి గురైన భక్తులు శనివారం నందిగామ మండల కేంద్రంలో అభిమానులు ఆయా పార్టీల రాజకీయ ప్రముఖులు అధికారులు అభిమానులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పరమ పవిత్ర హృదయుడైన గురుస్వామి సతీష్‌న్ నాయర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ భగవంతుడని వేడుకున్నారు. గురుస్వామికి నివాళులర్పించిన వారిలోనందిగామ ఎంపిటిసి కొమ్ముకృష్ణ, చింటేటి కృష్ణ, కుంచం సంతోష్‌కుఆర్ పిట్టల రాములు చాకలి నర్సింలు చించేటి శివగౌడ్ బి లింగంగౌడ్, సోమ సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా ప్రభుత్వ కృషి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**నవాబుపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** రాష్ట్రంలో అన్ని ప్రతి గ్రామం అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం తగిన విదానాలను రూపొందిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం కంకణ బద్దులై ఉన్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఉపాధిహామీ ద్వారా విడుదలైన నిధుల వివరాలనుతెలిపారు. ప్రభుత్వం మండలానికి కోటి 50 లక్షల రూపాయలను ఆయా అభివృద్ధి పనుల కోసం మంజూరు చేసినట్లు వారు తెలిపారు. అదేవిధంగా వట్టిమీనపల్లి నాగిరెడ్డిపల్లి కమ్మరిగూడ గ్రామాలకు నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి 20 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్‌రెడ్డి చిట్టిగిద్ద ఎంపిటిసి ఎక్బాల్ వట్టిమీనపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి మాజీ ఉపసర్పంచ్ గోపాలకృష్ణ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూవివాదంలో ఒకరిపై ఒకరు దాడి

**చౌడాపూర్ ఫిబ్రవరి17,ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని ఈర్ల వాగు తండా గ్రామపంచాయతీ హీర్యా నాయక్ తండాలో భూమి సరిహద్దుల విషయంలో బాణావత్ పాండు,కేతవత్ లాలు కుటుంబాల మధ్య భూతగాదానికి దారి తీసింది.హీర్యా నాయక్ తండాలో దాదాపు 20 ఎకరాల భూమి మాదంటే మాదని ఇరు కుటుంబాలు, ఒకరిపై ఒకరు కర్రలు ,రాళ్లతో దాడి చేసుకున్నారు. భూమిలో సరిహద్దులను ఏర్పాటు చేసే విషయంలో జరిగిన ఘటనలో ఆరుగురు గాయపడగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి గాయపడ్డ వారిని తరలించారు. ఘటనపై ఇరువర్గాలు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారని,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చౌడపూర్,కుల్కచర్ల ఉమ్మడి మండలాల ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు.

## నేడు మేడ్చల్‌లో హిందు సమ్మేళనం

**మేడ్చల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** మేడ్చల్‌లో నేడు శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందు సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను శ్రీరాముని ఆశీర్వాదముగా ఇంటింటికి అందజేసే కార్యక్రమం సంపూర్ణంగా జరుపుకున్న సందర్భంగా నేడు మేడ్చల్‌లోని న్యూ లిటిల్‌లిల్లీ పాఠశాలలో ఉదయం 10 గంటలకు సమ్మేళనం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హిందు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య

## రిషి టాలెంట్‌లో అలరించిన స్వపరి పాలన

**ఆమనగల్లు, ఫిబ్రవరి17, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని రిషి టాలెంట్ హైస్కూల్‌లో శనివారం స్వపరి పాలన దినోత్సవం జరిగింది. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించి తోటి విద్యార్థులకు పాఠాలు భోధించారు. సంప్రదాయ రీతిలో వస్త్రధారణతో ముస్తాబై పాఠశాలకు హాజరైన ఒకరోజు ఉపాధ్యాయుల బృందం చూపరులను విశేషంగా ఆకట్టుకున్నారు. స్వయంపాలనతో పాఠశాల్లో సందడి నెలకొన్నది. విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ఇతరులు విచ్చేసి స్వయం పాలనను తిలకించారు. పాఠశాల కరస్పాండెంట్ అవ్వారి నిరంజన్ పర్యవేక్షణలో విద్యార్థులు స్వపరి పాలన జరుపుకున్నారు. ఆర్జేడీగా నాగమణి, డీఈఓ మౌనిక, ఎంఈఓ అబిజ్ఞ, కరస్పాండెంట్ సిహెచ్ ఆకాష్, ప్రిన్సిపాల్‌గా సంపత్‌కుమా ర్‌తోపాటు 60మంది విద్యార్థులు స్వయం పాలనలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన ముగింపు వేడుకలకు ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రతిభ చాటిన ఒకరోజు ఉపాధ్యాయ బృందానికి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్, ప్రిన్సిపాల్ పూర్ణచందర్, లలిత, పాఠశాల అకాడమిక్ అడ్వయిజర్స్ గాజుల సత్యరాములు, ఏలె రమేష్, అరుకలి నిరంజన్, ఉపాధ్యాయ బృందం శ్రీదేవి, రమాదేవి, కృష్ణయ్య, యాదయ్య, బిక్కు, ప్రేమ్ తదితరులు ఉన్నారు.

## 12లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం



మేడిగడ్డలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ అనితవిజయ్

**ఆమనగల్లు, ఫిబ్రవరి17, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండాలో నూతనంగా నిర్మించతలపెట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను స్థానిక ఎంపీపీ నేనావత్ అనితవిజయ్ ప్రారంభించారు. మండల పరిషత్ నుండి రూ. 2.10లక్షలు, ఎన్ఆర్ఈజీఎస్ నుండి రూ. 10లక్షల నిధులతో సీసీరోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. శనివారం ఎంపీపీ అనితవిజయ్ ముఖ్య అతిథిగా విచ్చేసి భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మండల అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ఆమె వివరించారు. రహదారుల నిర్మాణంతోనే గ్రామాలాభివృద్ధి సాధ్యపడుతుందని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో కార్యదర్శి వెంకటయ్య,మల్లేశ్, కెఎన్ఆర్ యువసేన జిల్లా నాయకుడు విజయ్‌రాథోడ్, పురుషోత్తం, హేమ, సోమ్లు, వినయ్, శ్రీను, హన్మ తదితరులు ఉన్నారు.

## నియమ నిష్టలు పాటించాలి

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 17,(ప్రభాతవార్త):** శివమాలధరణ చేసుకుంటున్న శివ భక్తులు తప్పని సరిగా నియమ నిష్టలు పాటించాలని గురుస్వామి కమ్మఠ భూపాల చారి అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో అర్థమండల శివమాళదరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన శివభక్తులకు మాళధరణ చేసినట్లు ఆయన వివరించారు. ఆదివారం నుంచి ప్రతిరోజు ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ కార్యక్రమాలు ఉంటాయని ఆయన పెర్కొన్నారు. పూజ కార్యక్రమంలో శివభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపా కాఠాక్షాలు పొందాలని కోరారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 17,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహారించి స్వయం పరిపాలని దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు కలెక్టర్‌గా ఫాతిమ, జెడిగా శివకుమార్, డిఈఓగా తుభా ఫాతిమ, ఎంఈఓగా విజయలక్ష్మీ, ప్రధానోపాధ్యా యురాలుగా స్వాతిలు వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ లేని 3 దుకాణాలు సీజ్

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని వ్యాపారస్తులు, దుకాణదారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్‌ను తీసుకోవాలని లేనిచో కఠిన చర్యలు గైకొంటామని పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ వాణి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో పలు దుకాణాలను శనివారం తనిఖీ చేసి ట్రేడ్ లైసెన్ లేకుండా మద్యం షాపు నడుపుతున్న ఎస్‌వీడీ వైన్ షాపును సీజ్ చేసినట్లు తెలిపారు. మద్యం షాపుతో పాటు మరో రెండు దుకాణాలను సీజ్ చేసినట్లు సానిటరీ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పర్యావరణ ఇంజినీర్ సాయితేజ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బైకు దొంగ రిమాండ్

**ఆదిభట్ల ఫిబ్రవరి17,ప్రభాతవార్త :** వాహనాలను దొంగతనం చేస్తూ ఉన్న వ్యక్తిని రిమాండ్‌కు తరలించిన ఘటన ఆదిభట్ల పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... విజయవాడకు చెందిన షేక్ అబ్దుల్ అలియాస్ బాజీ బాష ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో గల బొంగులూరుకి తల్లి,సోదరునితో కలిసి వచ్చారు.బెంగళూరులోనే నివాసం ఉంటూ పెయింటర్‌గా పనిచేస్తూ ఉండేవాడు అయితే కొన్ని రోజులుగా బాజీ భాష వాహనాలను దొంగతనంకు పాల్పడుతున్నట్లు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు నిఘా పెట్టి శుక్రవారం అరెస్టు చేశారు.గతంలోనూ చోరీ చేసిన మూడు బైకులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఆదిభట్లకు కొత్త మున్సిపల్ కమిషనర్

**ఆదిభట్ల ఫిబ్రవరి17,ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిభట్ల మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాలకృష్ణ బాధ్యతలు స్వీకరించారు.ఇన్ని రోజులు ఇక్కడ కమిషనర్‌గా పనిచేసిన అమరేందర్ రెడ్డి వారం రోజుల క్రితం దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు.దీంతో తుర్కయంజాల్ కమిషనర్ శ్రీకాంత్ ఇంచార్జీ కమిషనర్‌గా వ్యవహరించారు.ప్రస్తుతం ఆదిభట్ల మున్సిపాలిటీ కమిషనర్‌గా బాలకృష్ణ పూర్తి బాధ్యతలు చేపట్టారు.ఆయనకు మున్సిపాలిటీ అధికారులు స్వాగతం పలికారు.

## యంపిడిఓ లక్ష్మప్ప సేవలు మరువలేనివి

### ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు లొంక నర్సిములు

**పెద్దేముల్, పిబ్రవరి 17, ప్రభాతవార్త:** మండల అభివృద్ధికి నిరంతరం కృషిచేసిన యంపిడిఓ లక్ష్మప్ప సేవలు మరువలేనివని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు లొంక నర్సిములు అన్నారు. యంపిడిఓ లక్ష్మప్ప బదిలీ కావడంతో శనివారం పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో ముదిరాజ్ సంఘం తరపున ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లొంక నర్సిములు మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన లక్ష్మప్ప అభినందనీయులని అన్నారు. యంపిడిఓ లక్ష్మప్పను ఆదర్శంగా తీసుకొని ఆయా శాఖల అధికారులు అభివృద్దిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మాజీ ఉపసర్పంచ్ బోయిని మల్లప్ప,సంగమేశ్వర్, రాములు తదితరులు పాల్గొన్నారు.



యంపిడిఓను సన్మానిస్తున్న లొంక నర్సిములు తదితరులు

# బీసీ కులగణనపై ఏకగ్రీవ తీర్మాణం అభినందనీయం

- షాదనగర్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్
- బీసీల ఎన్నో ఏళ్ల కళ సాకారం అవుతుంది
- అంబేద్కర్, పూలే ఆశయాలకు సార్థకత తీసుకొచ్చిన సీఎం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త) :** బీసీ కుల గణన చేపట్టాలని ఎన్నో ఏళ్లుగా బీసీ సంఘాలు కోరుతున్నాయని, వారి అభీష్టం మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీ కులగణన అంశాన్ని అసెంబ్లీలో ప్రవేపెట్టడం చాలా సంతోషకరమైన విషయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీ కుల గణన అంశం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మాణం పొందడం చాలా సంతోషంగా ఉందని, అందుకు సహకరించిన ప్రతిపక్షాలకు సహితం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీల పోరాట ఫలితంగా రాహుల్ గాంధీ ఆశయాల సాధనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఏన్నో ఏళ్లుగా బీసీల కులగణన చేపట్టాలని బీసీ ల సంఘాల నాయకులు కోరుతున్నారని, వారి కోరిక నేరవేరబోతుందని అన్నారు. పూలే స్ఫూర్తితో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అణగారిన కులాల అభ్యున్నతికి ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లను తెచ్చారని ఆయన గుర్తు చేశారు. దేశ చరిత్రలోనే మొట్టమొదటగా బీసీ కులగణన చేపట్టిన ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే అన్ని వర్గాల వారికి సమానమైన న్యాయం జరుగుతుందని మరోసారి రుజువైందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బబార్‌ఖాన్, బీసీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాయల్టీ తగ్గిస్తేనే పరిశ్రమలు కొనసాగుతాయి

### అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావన అభినందనీయం

### హర్షం వ్యక్తం చేసిన క్వారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

**తాండూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** తాండూరు ప్రాంతంలో ఎంతో ప్రసిద్ది చెందిన నాపరాతి ఖనిజ సంపదపై ప్రభుత్వం రాయల్టీ తగ్గిస్తేనే పరిశ్రమలు కొనసాగుతాయని, వ్యాపారులకు మనుగడ ఉంటుందని తాండూరు క్వారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు. ఖనిజ సంపదపై ప్రభుత్వం పెంచిన రాయల్టీపై, పరిశ్రమలపై ఆధారపడి జీవనోపాధి సాగిస్తున్న యజమానులు, కార్మికులు, తాండూరు ప్రాంత సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించడంపై అసోసియేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం తాండూరు పట్టణంలోని స్టోన్ భవన్‌లో క్వారీ ఓనర్స్ లసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ రావూఫ్, ఉపాధ్యక్షులు ఓంప్రకాష్ సోమాని, అన్వర్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి జుబేర్ లాల తదితరులు మీడియాతో మాట్లాడారు. తాండూరు ప్రాంతంలో ఎంతో ప్రసిద్ది చెందిన నాపరాతి పరిశ్రమలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయని అన్నారు. నాపరాతి పరిశ్రమలలో సుమారు 15నుండి 20వేల మంది ఉపాధి పొందుతున్నారని తెలిపారు. అయితే, ప్రభుత్వం రాయల్టీ, సిగ్నియోరేజ్ ఫీజులు పెంచడంవల్ల వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని అన్నారు. తాండూరు సరిహద్దు కర్ణాటకలో రాయల్టీ రూ.800 ఉండగా.. ఇక్కడ తాండూరులో రూ. 2850లకు పెంచడం జరిగిందన్నారు. దీంతో నాపరాతి పరిశ్రమలపై ఆధారపడి ఉన్న వారి పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. ఈ క్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి అసెంబ్లీ సమావేశంలో నాపరాతి సమస్యలపై ప్రస్తావించడం శుభపరిణామమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా కావడం, స్పీకర్ ప్రసాద్‌కుమార్ పుట్టిన ప్రాంతం కావడంతో ఇక్కడి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## శివాజీ సంకల్పయాత్రను విజయవంతం చేయాలి

### హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు

**తాండూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఈనెల 19న నిర్వహించనున్న సంకల్పయాత్ర విజయవంతం చేయాలని హిందూఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, భజరంగ్‌దళ్ నాయకులు రజని, హిందూ వాహిని నాయకులు కుర్వ జగదీష్ తదితరులు కోరారు. సోమవారం శివాజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని కాళికాదేవి ఆలయం నుంచి శివాజీ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో అన్ని సంఘాల నాయకులు, రాజకీయ ప్రముఖులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పది విద్యార్థుల భవిష్యత్తుకు పునాది

- పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ
- పాఠశాల అభివృద్ధికి సొంత నిధుల 10లక్షలు వెచ్చిస్తున్నట్లు వెల్లడి

**షాద్‌నగర్, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త) :** పాఠశాల స్థాయి నుంచి ఉన్నత శిఖరాలకు చేరుకునే విద్యార్థులకు 10వ తరగతి ఒక పునాది లాంటిదని, విద్యార్థులంతా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని కుంట బడిలో 10వ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు అందెమోహన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, తదితర అధ్యాపక బృందం ఎమ్మెల్యేను శాలువతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో నెలకొన్న కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తన సొంత నిధుల నుంచి రూ.10లక్షలు మంజూరు చేస్తానని పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని వారికి హామీ ఇచ్చారు. దాంతో అధ్యాపక బృందం,



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, యూత్ నాయకుడు అందెమోహన్ తదితరులు.

విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... వార్షిక పరీక్షలకు సన్నద్ధమవుతున్న 10వ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అత్యుత్తమైన మార్కులు తెచ్చుకొని చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికి ఆల్ ది బెస్ట్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, రఘు, ఎన్ఎస్‌యూఐ నాయకులు అందెమోహన్, ఖాదీర్, లింగారెడ్డిగూడ ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

### మండల కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి

**పెద్దేముల్, పిబ్రవరి 17, ప్రభాతవార్త:** భాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామని మండల కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలం ఊరెంటితాండాలో నిరుపేద కుటుంబానికి చెందిన సలీబాయి మృతి చెందిన విషయాన్ని గ్రామస్థుల ద్వారా తెలుసుకున్న ఎస్.నారాయన్‌రెడ్డి బాధిత కుటుంబానికి తనవంతు సహయంగా రూ. 5 వేలు ఆమే మనుమడు శంకర్‌నాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ గోపాల్, గ్రామస్థులు రతన్, డాకునాయక్ తదితరులు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఎస్.నారాయన్‌రెడ్డి ఆర్థిక సహయం చేయడం అభినందనీయమని అన్నారు. నిరుపేదలకు సహయం చేసేందుకు ఎస్.నారాయన్‌రెడ్డి ముందు వరుసలో ఉన్నారని అన్నారు. బాధిత కుటుంబానికి ఆయన అండగా నిలవడంతో పలువురు అభినందనలు తెలిపారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహయం అందజేస్తున్న దృశ్యం

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని రాష్ట్రన ఎస్టీయు అధ్యక్షులు ఎం. పర్వతిరెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని ఎస్‌టీయు కార్యాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి టీచర్స్ యూనియ్దన్ సంగారెడ్డి జిల్లా శాఖ ప్రథమ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న నాలుగు వాయిదాల కరువు భత్యం 14.56 శాలం (డీఏ)లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రభు త్వ ఉద్యోగులకు ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాల్లో నెలసరి వేతనాలు జమ కాక పోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రతి నెల ఒకటవ తేదిన జీతాలు అందే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నిలబెట్టుకుని పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని అన్నారు. 317 జీ.ఓ. ప్రకారం నష్టపోయిన ఉపాధ్యా యులకు న్యాయం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆర్థికపరమైన బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శులు హఫీజ్ జీవన్‌రాథోడ్,జిల్లా అధ్యక్షులు సయ్యద్ సాబేర్ అలీ, శివశంకర్, రాజ్‌కుమార్, జ్ఞానేశ్వర్, దేవిసింగ్, విజయ్‌కుమార్, ప్రతాప్ రెడ్డి, షకీల్ అహ్మద్, బషీర్, సుందర్‌రావు, విజయ్‌కుమార్, ప్రకాష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాంజెండర్లకు గుర్తింపు కార్డుపై అవగాహన సదస్సు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి17,ప్రభాతవార్త :** వికారాబాద్ మండల సమైక్య కార్యాలయంలో మహిళ,శిశు ,వికలాంగులు వయోవృద్ధుల ట్రాంజెండర్స్ సాధికారిత శాఖ ఆధ్వర్యంలో ట్రాంజెండర్లకు గుర్తింపు కార్డు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ముఖ్య న్యాయ సహాయ అధికారి వెంకటేష్,డిప్యూటీ లీగల్ ఎయిడ్ రాము,హాజరై మాట్లాడుతూ.... టాంజెండర్లకు భారత రాజ్యాంగం వ్యక్తుల హక్కుల చట్టం 2019 ప్రకారం వారికి కొన్ని హక్కులు కలవు అందులో భాగంగా గుర్తింపు కార్డు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకుని కలెక్టర్ ద్వారా 15 రోజులలో తీసుకోగలరని అలాగే వారికి సమాజంలో ఎటువంటి వివక్ష కలిగిన వారు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు ఇవ్వాలని తెలిపారు.అనంతరం వికలాంగులు ,వయోవృద్ధుల సంక్షేమ పెళ్లి రెస్పాన్స్ ఆఫీసర్ మెరుపురి వెంకటేష్ మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం వయవృద్ధుల హెల్ప్‌లైన్ నెంబర్ 14567 టోల్ ఫ్రీ నెంబర్ ఉపయోగించుకోగలరని వృద్ధులకు ఎటువంటి సమస్యలున్న నెంబర్‌కి కాల్ చేయాలని ఇది ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు పనిచేస్తుందని అలాగే రాష్ట్ర వికలాంగుల హెల్ప్ లైన్ నెంబర్ 155326 ఉపయోగించుకొని వికలాంగులకు ఆర్థిక సాయం ఇన్ఫర్మేషన్,సహాయ పరికరాల ఇన్ఫర్మేషన్ ,యుడిఐడి కార్డు ఇన్ఫర్మేషన్,వికలాంగులకు ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్ఫర్మేషన్,వికలాంగులకు ఎటువంటి సమస్యలు ఉన్నపై నెంబర్‌కి కాల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ వరలక్ష్మీ,బాబు,ట్రాంజెండర్ జిల్లా అధ్యక్షురాలు రమ్యశ్రీ,తదితరులు పాల్గొన్నారు.

## 20న తాండూరులో బిజెపి బస్సుయాత్ర ప్రారంభం

**తాండూరు టౌన్ ఫిబ్రవరి17,ప్రభాతవార్త :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మక చేపడుతున్న రాజ రాజేశ్వరి బస్సు యాత్రను తాండూరులో ఈనెల 20న (మంగళవారం ) ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి జ్యోతిర్యాదిత్య సిందియ హాజరై ప్రారంభించనున్నారని జిల్లా బిజెపి అధికారి ప్రతినిధి వెంకట్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యనాయకులు బండి సంజయ్,కొండా విశ్వేశ్వర్ రెడ్డి,ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారని కావున జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు తాండూరు నియోజకవర్గాన్ని పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అంతర్జాతీయ విద్యను అందించడమే లక్ష్యం

శామీర్‌పేట ఫిబ్రవరి17,ప్రభాతవార్త : అభివృద్ధి చెందుతున్న నగరాలకు అంతర్జాతీయ విద్యను అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో భారతదేశం, విదేశాలలో ప్రపంచ అవకాశాల కోసం పెరుగుతున్న డిమాండను తీర్చడం కోసం కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ దేశం ఒక వెయ్యి పాఠశాలలతో తన పాద ముద్రను పెంచుకోవాలని మరియు 5 లక్షల మంది అభ్యాసకులను చేరుకోవాలని యోచిస్తోంది.

## సుద్ద ఖనిజాలు, పరిశ్రమలపై అసెంబ్లీలో విన్నవించిన ఎమ్మెల్యే అభినందనీయులు

### మానుప్యాక్చరర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆసీఫ్

**పెద్దేముల్, పిబ్రవరి 17, ప్రభాతవార్త:** సుద్ద ఖనిజాలు, పరిశ్రమలపై అసెంబ్లిలో విన్నవించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అభినందనీయులని పుల్లర్స్ అర్త్, మైన్స్ మానుప్యాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆసీఫ్,ఉపాధ్యాక్షులు పి.మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉప్పరి రవిందర్, ట్రేజరర్ జహీర్ బాబా, సహయ కార్యదర్శులు డివై నర్సిములు, వినోద్‌కుమార్, సలహదారులుగా యంవి రాంరెడ్డి, ఉప్పరి మల్లేశం,టి.బస్వరాజ్, పి.బలవంతురెడ్డి, ఎక్సుక్యూటివ్ మెంబర్స్ బి.అయ్యపురెడ్డి, పి.అంజిల్‌రెడ్డి, జె.మహిపాల్‌రెడ్డి, బి,బిచ్చప్ప,విజయ్ తదితరులు అన్నారు.

## అరుదైన వ్యాధులపై అవగాహన కల్పించనుంది

శామీర్‌పేట ఫిబ్రవరి17,ప్రభాతవార్త : ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డిసిజెస్ ఇండియా తన వార్షిక ఫ్లాగ్ షిప్ ఈవెంట్ రేస్ ఫర్ 7ను ఫిబ్రవరి25న హైదరాబాద్‌తో పాటు పలు నగరాల్లో నిర్వహించనుంది.అరుదైన వ్యాధులపై అవగాహన పెంచడం,రోగులకు,వారి కుటుంబాలకు జాతీయ,అంతర్జాతీయ వనరులను అందుబాటులోకి తేవడం ఈ ప్రక్రియలో వారికి సాధికారిత కల్పించడమే 7 కిలోమీటర్ల మారథాన్ ప్రధాన లక్ష్యమని పలువురు ప్రతినిధులు వెల్లడించారు.

## ఘనంగా పందెం గుండు పోటీలు

**తలకొండపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాఆపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన బండలాగుడు పోటీలు ఘనంగా విజయవంతమయ్యాయి. ఈ ఎండ్లలో బండలాగు పోటీలను మాజీ సర్పంచ్ దాసరి కిష్టయ్య ఎంపిటిసి నాలాపురం వందన శ్రీనివాస్‌రెడ్డి ఎమిరెడ్డి రంగారెడ్డితో కలిసి స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ జోడెద్దుల బండలాగుడు పోటీలను ప్రారంభించారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా రాజాగౌడ్

రాయపోల్,ఫిబ్రవరి17 ప్రభాతవార్త

రాయపోల్ మండల బీజెపి అధ్యక్షుడిగా వడ్డేపల్లి గ్రామానికి చెందిన రాజాగారి రాజాగౌడ్‌ను నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డితెలిపారు. బిజెపి సిద్దాంత, ఆదర్శాలకు అంకితమై నీతి, నిజాయితీ పనిచేసినందుకు రాజాగౌడ్‌ను బిజెపి మండల అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజా గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బిజెపి రాయపోల్ మండల అధ్యక్షుడిగా నియమించినందుకు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డి గారికి, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు గారికి, జిల్లా ప్రదాన కార్యదర్శి విభిషన్‌రెడ్డి గారికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేష్ గారికి, మాదాసు వెంకట్‌గౌడ్ గారికి, పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు

## బీరప్ప కామారతి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):**
గొల్లకురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప కామారతి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిగుప్త, మున్సిపల్ కమిషనర్ నర్సయ్యలు పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 6,7 వార్డులోని సంగుపల్లి గ్రామంలో బీరప్ప కామారతి కళ్యాణ మహోత్సవం కురుమ సంఘం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి ఆటంకాలు జరుగకుండా నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, మున్సిపల్ సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కళ్యాణ మహోత్సవానికి సుమారు 10వేల మంది భక్తులు హాజరవుతున్నట్లు తెలిపారు. అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగే ఈ కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాలతో పాటు గ్రామస్తుల బంధువులు పెద్దఎత్తున హాజరవుతారని అన్నారు. వారివెంట కౌన్సిలర్లు బబ్బూరి రజితగౌడ్, కూరాకుల శ్రీనివాస్, మున్సిపల్ ఇంజనీర్లు కిష్టన్న, శ్రీలత, దేవాలయ కమిటీ సభ్యులు యాదగిరి, బీరయ్య, మహంకాళి నరేష్, యాదగిరి, నర్సింలు, రాజయ్య, లక్ష్మణ్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యకు తరలివెళ్ళిన శ్రీరామ భక్తులు



అయోధ్యకు బయల్దేరుతున్న రామ భక్తులు

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):**
అయోధ్యలోని బాలరామున్ని దర్శించుకోవడానికి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 50 మంది భక్తులు శనివారం తరలివెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు వడ్డేపల్లి ప్రసాద్, టెంట్‌హౌజ్ నర్సింలు, గంగిశెట్టి భాస్కర్, గొడుగు రాజులు మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరంను దర్శించుకోవడం మా పూర్వజన్మ సుకృతమన్నారు. అయోధ్యకు వెళ్ళిన వారిలో మహేష్‌యాదవ్, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన అశోక్‌గౌడ్



నర్సాపూర్ నూతన ఎస్ఐ పుష్పరాజ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియ జేస్తున్న కాంగ్రెస్ మండల ఓబిసిసెల్ అధ్యక్షులు అశోక్‌గౌడ్, నర్సింహ్మాచారి తదితరులు

**నర్సాపూర్,ఫిబ్రవరి 17.ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణానికి నూతనంగా బదిలీ పై వచ్చిన ఎస్ఐ పుష్పరాజ్ ను శనివారం నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఓబిసిసెల్ అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్,శివ్వంపేట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింహ్మాచారి, చందు లు మర్యాదపూర్వకంగా ఎస్ఐ పుష్పరాజ్ ను కలిశారు. ఈసందర్బంగా ఆయనకు శాలూవాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఫిరామల్ ఫౌండేషన్‌తో గ్రామాల్లో మౌలిక వసతులు



విలేఖరులతో మాట్లాడుతున్న పిరమల్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ మేనేజర్ ఆసిస్ ఆశావా

**జహీరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని దిగ్వాల్ గ్రామంలోని ఫిరామిల్ కంపెనీ పరిధిలోని దిగ్వాల్, చిల్కపల్లి గ్రామాల్లో ఫిరామల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయలు కల్పిస్తున్నట్లు పిరమల్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ మేనేజర్ ఆసిస్ ఆశావా, కాజల్ దావే సావిక్ బెనర్జీ కమలేశ్వరులు అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దిగ్వాల్, చిలకపల్లి గ్రామాలను ఫౌండేషన్ దత్తత తీసుకున్నట్లు గుర్తు చేశారు. గ్రామాల్లో నిరుద్యోగ యువత, విద్యార్థులకు, మహిళలకు వివిధ రంగాల్లో ఉపాధి కల్పించేందుకు తమ సంస్థ తరపున శిక్షణ ఇచ్చి ఉపాధి అందుకునేలా చూస్తామన్నారు. ఆయా గ్రామాల్లో లైబ్రరీలను సైతం ఏర్పాటు చేయనున్నామన్నారు. విద్యావంతులకు కంప్యూటర్ శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు అందుకునేలా చేస్తామన్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలకు ఆయా రంగాల్లో శిక్షణ ఇచ్చి వారు ఆర్థికంగా ఎదిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

### విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు అందజేత

**చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** మండల పరిధి సూరారం జడ్పీ ఉన్నత పాఠశాలలోని పదవతరగతి విద్యార్థులకు శనివారంఇదే గ్రామానికి చెందిన శ్రీకాంత్ జ్ఞాపకార్థం అతని మిత్రులు పరీక్ష ప్యాడ్‌లను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి, శివప్రసాద్ యువకులు ప్రశాంత్, దేవేందర్, సురేష్, యాదగిరి, శివకుమార్, నాగరాజు, నవీన్ బాబు, సత్యనారాయణ, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.



సూరారం జడ్పీ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి

# క్రైస్తవులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

-డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ

హుస్నాబాద్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త

హైదరాబాద్‌కు సమీపంగా ఉన్న చేవెళ్ల నియోజకవర్గంలో క్రైస్తవ మందిరంలో కొంతమంది మతోన్మాదులు చొరబడి వారిపై దాడి చేసిన నేపథ్యంలో వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హుస్నాబాద్ డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఐజాక్ డిమాండ్ చేశారు. శనివారం రోజున పట్టణ కేంద్రంలో డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. స్వతంత్ర్య దేశంలో ప్రతీ వ్యక్తికి స్వేచ్చ ఉందని, కొందరు ప్రజాస్వామ్యాన్ని కాలదన్నుతున్నారని మండిపడ్డారు. వారి దాడిలో దాదావు 25 మంది ప్రాణాపాయ స్థితిలో గాంధీ ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్నారని ఈ విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వంవెంటనే స్పందించి ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. అనంతరం హుస్నాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి సాల్మన్, అసోసియోషన్ చైర్మెన్ మలాకీ, ఉపాధ్యక్షులు విజయ్, సలహాదారులు మోజేస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.




క్రైస్తవుల శాంతియుత ర్యాలీ దృశ్యం

## ఎల్లాపూర్‌లో స్వయం పరిపాలన



ఎల్లాపూర్‌లో స్వయం పరిపాలన జరుపుకుంటున్న విద్యార్థులు

**పాపన్నపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎల్లాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. డీఈఓగా మహేష్, ఎంఈఓగా కార్తీక్, ప్రదానోపాధ్యాయులుగా అవంతిక, ఉపాధ్యాయులుగా జగదీష్, భాను ప్రసాద్, ప్రభాస్, నంద వర్ధన్, దివ్యశ్రీ, సుచిత్రలు బాధ్యతలు నిర్వహించారు. ప్రతిభ చాటిన ఉపాధ్యాయులైన విద్యార్థులను ప్రధాన ఉపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయులు విక్రమ్ గౌడ్, అంబికా సోని, వసంత, అలవేణి, సంగీత, శివ భవానిలు ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలి

-మండల విద్యాశాఖ అధికారి నరసింహారెడ్డి



మాట్లాడుతున్న ఎంఈవో నరసింహారెడ్డి

అక్కన్నపేట,ఫిబ్రవరి17,ప్రభాతవార్త

విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలని మండల విద్యాశాఖ అధికారి నరసింహారెడ్డి అన్నారు. శనివారం రోజున జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యాశాఖ,జిల్లా సైన్స్‌ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ ట్యాలెంట్ టెస్ట్‌ను మండల వనరుల కేంద్రంలో 8,9వ తరగతుల విద్యార్థులకు నిర్వహించారు. అనంతరం ఈ పరీక్షలో ప్రతిభ చూపిన మెదటి,ద్వితీయ స్థానాల విద్యార్థులకు బహుమతులు,జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రంగా నాయక్,ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్,సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి బస్సును ప్రారంభించాలి



చిన్నశంకరంపేటలో మాట్లాడుతున్న బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు

**చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:**
మెదక్ నుండి చిన్నశంకరంపేట పట్టణం మీదుగా యాదగిరి గుట్ట బస్సును ప్రయాణికుల సౌకర్యార్థం పునరుద్దరించాలని బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు అధికారులను కోరారు. శనివారం చిన్నశంకరంపేటలో పట్టణంలో నిర్వహించిన స్థానిక విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంత కాలం క్రితం ఉదయం మెదక్ నుండి యాదగిరి గుట్ట వరకు ఆర్టీసీ బస్సు వెల్తుండేదని, ఈ బస్సు నడిచినంత కాలం భక్తులు యాదగిరి గుట్ట దైవ దర్శనానికి సులువుగా వెళ్తుండేవారని, ఇప్పుడు నాలుగు బస్సులు మారాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. చిన్నశంకరంపేట, చేగుంట మండలాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు గత్యంతరం లేక, మెదక్‌లోని ప్రభుత్వ కళాశాలకు వెళ్తున్నారని, బస్సు ఉన్నప్పుడు గజ్వేల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే వారని వివరించాఉ. ఆర్టీసీ అధికారులు బస్సును పునరుద్దరిస్తే భక్తులకు, విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని, ఆర్టీసీ అధికారులు చొరవ తీసుకొని బస్సును పునరుద్దరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆకుల రాజు, శ్రీను, మధు, మహేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం

కొండపాక, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

కొండపాక గ్రామానికి చెందిన పులిగిల్ల కనకయ్య గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న భారతి జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ శుక్రవారం బాధితుడిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ॥ 10 వేల ఆర్థిక సహాయం అందించారు.

## తొగుటలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులు

తొగుట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని తొగుట ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్య బోధన చేశారు. డీఈవోగా బోదాసు కీర్తన, డిప్యూటీ డీఈవోగా పిట్ల ప్రణయ్, ఎంఈవోగా మిట్టపల్లి భరత్, ఎంఎన్‌ఓగా బర్రెంకల మనోహర్, ప్రధానోపాధ్యాయులుగా కె.చందన, ఉపాధ్యాయులుగా స్పందన, అయేషా, భావన, చరణ్య, కీర్తన, మహేశ్వరీ, మైతిలి, నిహారిక, ప్రవళిక, సంధ్య, అభిలాష్, అజయ్, సాజన్, భరత్, చందు, కౌశిక్, నాగరాజు, నితిన్, పవన్, ప్రణయ్, ప్రసాద్, ప్రశాంత్, రాజేష్, సంతు, సంతోష్‌కుమార్, సాత్విక్, శివకుమార్, శివానంద్, సైదులు, శివకుమార్, శివకాంత్, ఫిజికల్ డైరెక్టర్లుగా లింగం, షాదుల్లా, భరత్‌లు వ్యవహరించారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా పేరాల తిరుపతి

నంగునూర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

బిజెపిని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని అ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పేరాల తిరుపతిరావు అన్నారు. జిల్లా ఉపాధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైనా సందర్భంగా శనివారం విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడంతో పాటు జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రెండో సారి బిజెపి జిల్లా ఉపాధ్యక్షునిగా అవకాశం కల్పించిన జిల్లా పార్టీ అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు, బిజెపి రాష్ట్ర మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రతి విద్యార్థి లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలి

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల ఇందూరు ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం డిప్లమా ప్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాలలో మొదటి సంవత్సరంలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలుకుతూ పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అటపాటలతో అనందంగా గడిపారు. క్రీడ పోటీల్లో విజేతలకు బహుమతులను అందించారు. అకాడమిక్ టాపర్ వచ్చిన విద్యార్థులకు సర్టిఫికెట్, బహుమతి అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వి.పి.రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యం ఏర్పాటు చేసుకొని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డా॥ బెనర్జీ, శాంతి, శ్రీఅస్మా,బాబు, ప్రేమ్, సునీత, నరేష్, గోపినాథ్, మహేష్, పర్శరాములు, బొడ్డు రఘు, పిఅర్ఓ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలి



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందించిన దృశ్యం

కొండపాక, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని హెచ్‌ఎం లక్ష్మి సూచించారు. శుక్రవారం దుద్దెడ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం లక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు బాలకిషన్ జాపకార్థం అయన ఇద్దరు కూతుళ్ళ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందించారు. అనంతరం అమె మాట్లాడుతూ బాలకిషన్ సార్ విద్యార్థుల అభ్యున్నతి కోరకు అనేక సంవత్సరాలు తన సర్వీసును కొనసాగిస్తూ అకస్మిక మరణం చెందడం బాధకరం అన్నారు. బాలకిషన్ సార్ కన్న కళలను నిజం చేయడానికి అయన కూతుళ్లు ముందుకు రావడం హర్షించతగిన విషయమన్నారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రజిని, చంద్రభాను, యాదగిరి, భారతి, హైమవతి, ఎసుమని, ఉమరాణి, అరుణ, జానకీ, భోదనేతర సిబ్బంది కృష్ణమూర్తి, హమీద తదితరులు పాల్గొన్నారు.

### ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైన్స్‌టాలెంట్ టెస్ట్‌లు




గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించిన దృశ్యం

కొండపాక, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లను నిర్వహించడం జరుగుతుందని కొండపాక బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సముద్రల శ్రీనివాస్ తెలపారు. శుక్రవారం మండల స్థాయి సైన్స్‌టాలెంట్ టెస్ట్‌ను కొండపాక బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఖమ్మంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు చిరంజీవి, ప్రనూష ప్రథమ స్థానంలో నిలిచారు. సిర్సనగండ్ల ఉన్నత పాఠశాల విద్యార్థి హేమ ద్వితీయ స్థానంలో నిలిచారు. అదే విధంగా కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో కుకునూరుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి మొదటి స్థానంలో వై. అజయ్, రెండవ స్థానంలో లకుడారం ఉన్నత పాఠశాల విద్యార్థి లోకేశ్వర్ నిలించారు. అయా పాఠశాలల హెచ్‌ఎంలు గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ టాలెంట్ టెస్ట్‌ను అయా మండల పరిధిలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందచేసిన మంత్రి దామోదర్



ఎల్ఓసి అందచేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

**మునిపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మునిపల్లి గ్రామానికి చెందిన బి సందీప్‌కు శనివారం 1 లక్ష రూపాయల ఎల్ఓసిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా అందచేశారు. గత 6 మాసాల క్రితం విద్యుత్ పనులు చేస్తున్న తరుణంలో రంపము చేయిపై పడటంతో నరాలు తెగిపోయాయి. కార్పోరేట్ ఆసుపత్రిలో మెరుగైన చికత్స అందుకునేందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా సిఎంఆర్ఎఫ్‌లో నిధులు మంజూరు చేయించి శనివారం క్షతగాత్రుడు సందీప్‌కు ఎల్ఓసి అందచేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

## చిల్వర జడ్పీహెచ్‌ఎస్‌లో స్వయం పాలన



చిల్వర్ జడ్పీహెచ్‌ఎస్‌లో స్వయం పాలన జరుపుకుంటున్న విద్యార్థులు

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మండలంలోని చిల్వర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. జిల్లా కలెక్టర్‌గా కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ అధికారిగా చంద్రకళ,ఎంఈఓగా కే దివ్య, ప్రధానోపాధ్యాయులుగా బన్నీ, ఉపాధ్యాయులుగా వైశాలి, మహేష్, దివ్య, రేణుక, స్రవంతి, మల్లేశం, సౌందర్య, శిరీష, ప్రమీల, యూసుఫ్, వినయ్, అరవిందరెడ్డి, విష్ణులు బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు జనార్ధన్, సవిత, మహతాబ్, విద్యాసాగర్, రాజరత్నం,సత్యనారాయణ,కరుణ, శంషు, సత్యం, హేమలత పాల్గొన్నారు.

## పోలీసు ఠాణాను పరిశీలించిన సిఐ



ఝరాసంగం పోలీసు ఠాణాను పరిశీలిస్తున్న సిఐ నవీన్‌కుమార్

ఝరాసంగం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన ఝరాసంగంలోని పోలీసు ఠాణాను జహీరాబాద్ రూరల్ సిఐ నవీన్‌కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం హద్నూర్ పోలీసు ఠాణాలో సిఐగా బాధ్యతలు స్వీకరించిన నవీన్‌కుమార్ అక్కడి నుంచి ఝరాసంగం పోలీసు ఠాణాకు చేరుకుని ఠాణాలోని రికార్డులను పరశీలించారు. తొలి మారు ఠాణాకు చేరుకున్న సిఐ నవీన్‌కుమార్‌ను ఎస్ఐ రాజేందర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

## పెండింగ్ డిఎలను విడుదల చేయాలి

-ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షుడు పర్వతరెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు పర్వతరెడ్డి

నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:

4 వాయిదాల కరువు భత్యం 14.56శాతం (డీఏ)లను వెంటనే విడుదల చేయాలని ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వతరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో ఏర్పాటు చేసిన సమావేశంలో పర్వతరెడ్డి మాట్లాడుతూ 1వ తారీఖున ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాల్లోకి జీతాలు జమచేయాలని సూచించారు. జీతాలు సకాలంలో అందక ఉపాధ్యాయులు పాట్లు పడాల్సి వస్తోందని విచారం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాన్ని కోరి తెచ్చుకున్నామని, ఫలితంగా 7 సంవత్సరాలు పదోన్నతుల కొరకు, 5 సంవత్సరాలు బదిలీల కొరకు ఎదురుచూడగా 2023 జనవరిలో బదిలీల, పదోన్నతుల కొరకు వెలువరించిన జీఓలు న్యాయ స్థానాల ముందు నిలబడలేకపోయాయన్నారు. జోన్ 2లో నిలిచిపోయిన పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేసి ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వానికి సూచించారు. 317 జీవోతో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, పెండింగ్ ఆర్థిక పరమైన బిల్లులను క్లీయర్ చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ కుమార్, జిల్లా అధ్యక్షులు సయనయద్ సాబేర్ అలీ, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు హాఫీజ్, జీవన్ రాథోడ్, శివశంకర్ రాథోడ్, రాజ్ కుమార్, జ్ఞానేశ్వర్, దేవి సింగ్, విజయ్‌కుమార్, ప్రతాప్‌రెడ్డి, షకీల్ ఆహ్మద్, సుందర్‌రావు, విజయ్‌కుమార్, ప్రకాష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### నూతన ఏసీపీ మధును సత్కరించిన కాంగ్రెస్ నాయకులు




నూతన ఏసీపీని సత్కరిస్తున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:

సిద్దిపేట ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన జి.మధును కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) శనివారం జిల్లా కేంద్రంలోని ఏసీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏసీపీని శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్యాదరి మధు, కోలన్ నరేష్, గయాజుద్దీన్,రాశద్ తదితరులు పాల్గొన్నారు.

## ఖడ్గం యువసేన ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్‌ల పంపిణీ

కొల్చారం,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:

కొల్చారం మండల పరిధిలోని కొంగోడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఖడ్గం యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పరీక్షా ప్యాడ్‌లను మరియు స్టేషనరి సామాగ్రిని ఖడ్గం యువసేన సభ్యులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు సురేష్ చారి మాట్లాడుతూ విద్యార్థులకు జీవితంలో ఉన్నత చదువులకు తొలి మెట్టు అయిన అయిన పదో తరగతి పరీక్షల కోసం ఎటువంటి ఒత్తిడి, ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, ప్రతి ఒక్కరు గొప్ప ఫలితాలు సాధించాలని, ఇంకా ఉన్నత చదువులు చదవి ఉన్నత స్థానానికి చేరాలని వారు కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పాఠశాలలో ఈ మధ్యనే పోలీసుల విభాగంలో ఉద్యోగం సాధించిన పూర్వ విద్యార్థులు అయిన అరవింద్,గంగాధర్‌లను పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు, సిబ్బంది మరియు యూత్ సభ్యులు రాజు, కుమార్, వి స్వామి, డి స్వామి, రామక్రిష్ణ, సుమంత్‌లు పాల్గోన్నారు.



విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లను పంపిణీ చేసిన ఖడ్గం యువసేన సభ్యులు

## న్యాల్‌కల్‌లో బసవేశ్వరుడికి పూజలు



న్యాల్‌కల్‌లో బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న లింగాయత్‌లు

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
కర్ణాటక రాష్ట్రంలో అందరి వాడు విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడిని సాంస్కృతి నాయకులుగా కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రకటించడం ఆనందంగా ఉందని లింగాయత్ సమాజ్, రాష్ట్రీయ బసవదళ్ కమిటి బాధ్యులు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర సమాజ్ కమిటి పిలుపు మేరకు మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో మహాత్మా బసవేశ్వరుడి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామంలోని బసవేశ్వరుడి విగ్రహానికి, రజకుల ఆరాధ్యదైవం మడివాళ మాచిదేవ్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. కర్నాటక రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో బసవేశ్వరుడి భావ చిత్ర పాటాలను ఉండేలా చూడాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం లింగాయత్‌లు గర్వించదగ్గ విషయంగా సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సమాజ్ బాధ్యులు పడకంటి శాంతయ్య, గార్లపల్లి శివరాజ్, సింగితం సిద్దన్న, సింగితం అమృత్, హోతి నాగిశెట్టి, బొల్లి శ్రీనివాస్, గున్నెల్లి బస్వరాజ్, చిప్పె సిద్దన్న, బోడపల్లి శ్రీశైలం, నీలకంఠరావు పాటిల్, గాండ్ల మహాలింగప్ప, పండరి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ 2వ వార్డులో సీసీ, డ్రైనేజీ పనులు ప్రారంభం



సీసీ, డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

**చేర్యాల,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**
చేర్యాల మున్సిపాలిటి రెండవ వార్డులో ఎంపి నిధులు రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రేనేజీ పనులను చైర్పర్సన్ అంకుగారి స్వరూపరాణి 2వ వార్డు కౌన్సిలర్ చెవిటి లింగం శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మరాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, ఉడుముల భాస్కర్‌రెడ్డి మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, కాంగ్రేస్ పార్టీ నాయకులు మంచాల చిరంజీవులు, కాటం శ్రీనివాస్, పోతుగంటి కర్ణాకర్, పసగల నవీన్, ఖాత నాగరాజు, భూమిగారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ సిఐగా నవీన్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
జహీరాబాద్ రూరల్ సిఐగా కె నవీన్‌కుమార్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సదాశివపేట సిఐగా విధులు నిర్వహించిన నవీన్‌కుమార్ జహీరాబాద్ రూరల్ సిఐగా అధికారులు బదలీ చేయడంతో శుక్రవారం హద్నూర్ పోలీసు ఠాణాలోని సిఐ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన సిఐ నవీన్‌కుమార్‌కు ఎస్సై, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంత వరకు జహీరాబాద్ రూరల్ సిఐగా విధులు నిర్వహించిన నోముల వెంకటేశంను ఐజి కార్యాలయానికి బదిలీ చేశారు.

## రికార్డులను పరిశీలించిన జడ్పీ సీఈఓ

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని శనివారం జడ్పీ సీఈఓ ఎల్లయ్య పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈజిఎస్‌కు సంబంధించిన అన్ని విషయాలను ఎంపిడిఓ శంకర్, ఉపాధి ఏపిఓ సుధాకర్‌లను సీఈఓ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా ఉప ముఖ్య కార్య నిర్వహణాధికారి రంగాచారి తదితరులు ఉన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు



వెలిమెల మోడల్ జూనియర్ కళాశాలలో సంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థులు

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
స్వర్గీయ చిరునోముల కృష్ణమూర్తి, పుష్పలతల స్మారకార్థం యుఎస్ఏలో నివాసం ఉంటున్న వారి కుటుంబ సభ్యులు వెలిమెల మోడల్ స్కూల్, కళాశాలల 5 మంది టాపర్ విద్యార్థులకు 25వేల రూపాయల చొప్పున మెరిట్ స్కాలర్ షిప్‌లు అందచేస్తున్నట్లు కళాశాల ప్రిన్సపాల్ ఏ రాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఇంటర్‌మీడియల్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఏ రాంప్రసాద్ మాట్లాడుతూ విద్యా సంస్థల్లో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. మోడల్ స్కూల్ రాష్ట్రంలోనే గొప్ప ప్రతిష్టను కలిగి ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

## భక్తులకు శుభవార్త ప్రకటించిన ఆర్టీసి

**జహీరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు వెళ్లలేని భక్తులకు తెలంగాణ ఆర్టీసి శుభవార్త ప్రకటించింది. జాతరకు వెళ్లి అమ్మవారిని దర్శించుకోని భక్తులు అమ్మవారి ప్రసాదాన్ని అందుకునేలా ఆర్టీసి అవకాశం కల్పిస్తున్నట్లు జహీరాబాద్ డిపో మేనేజర్ జివియస్ సత్యనారాయణ తెలపారు. బంగారం ప్రసాదం కొరకు భక్తులు డిపోలోని టిఎస్ ఆర్టీసి లాజిస్టిక్స్ కౌంటర్‌కు చేరుకుని ప్రసాదాన్ని బుక్ చేసుకోవాలని, లేదా డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ (9154298657)ను సంప్రదించి ప్రసాదాన్ని బుక్ చేసుకోవచ్చన్నారు. ప్రసాదాన్ని బుక్ చేసుకున్న భక్తులకు ప్రసాదాన్ని డోర్ డెలివరి చేస్తామన్నారు. ఒక్క ప్రసాదం బుక్ కొరకు 299 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, అవకాశం ఈ నెల 25వ తేదీ వరకు ఉంటందన, అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ సత్యనారాయణ సూచించారు.

## సైన్స్ టాలెంట్ టాపర్ మోడల్ స్కూల్ విద్యార్థి

**నంగునూర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :**
నంగునూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మండల పరిధిలోని అక్కనపల్లి మోడల్ స్కూల్ విద్యార్థి జీల రక్షిత మండల టాపర్‌గా నిలిచింది. ఈనెల 28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ పాల్గొనగా అక్కనపల్లి మోడల్ స్కూల్ విద్యార్థి ప్రథమ స్థానంలో నిలువగా ద్వితీయ స్థానంలో రాజగోపాల్‌పేట పాఠశాల విద్యార్థి నిలిచింది. ఈ సందర భంగా ప్రిన్సిపల్ రవీందర్‌గౌడ్, ఉపాధ్యాయులు రక్షితను అభినందించారు.

# విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలి

### -గజ్వేల్ ఏసిపి బాలాజీ

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):**
విద్యార్థులు విద్యతో పాటు సేవా దృక్పథం అలవర్చుకోవాలని గజ్వేల్ ఏసిపి బాలాజీ అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని సెయింట్ విన్సెంట్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఫుడ్ కార్నివాల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు ఏర్పాటుచేసిన స్టాళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసిపి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు వృత్తి విద్య పట్ల నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, అదేవిధంగా చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఫుడ్ కార్నివాల్ ద్వారా వచ్చిన నగదు మొత్తాన్ని ఆకలితో అలమటిస్తున్న అనాథల, అభాగ్యుల కడుపు నింపడానికి విద్యార్థులు కీలక పాత్ర పోషించడం అభినందనీయమని అన్నారు. సేవా దృక్పథాన్ని విద్యార్థుల్లో అలవర్చేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెవరెండ్ సిస్టర్ జానెట్, ఫాదర్ విల్సన్ డేవిస్, పిటిఏ చైర్మన్ కరుణాకర్, సిస్టర్ అలీనా, ఉపాధ్యాయులు కవిత, రేణుక, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఏర్పాటుచేసిన ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న ఏసిపి బాలాజీ

# జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటే : ఎస్ఐ బాలకృష్ణ



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ

**సిద్దిపేట రూరల్(చిన్నకోడూరు), ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :**
మనిషి మనుగడకు చదువు చాలా ముఖ్యమని..చదువు ఒక్కటి ఉంటే ఎక్కడైనా ఎలానైనా బతకొచ్చని చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ అన్నారు. చిన్నకోడూరు మండల పరిధిలోని రామంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు సైబర్ నేరాలు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, మానవ అక్రమ రవాణా, నిర్మూలన, గుడ్ టచ్, బాడ్ టచ్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటేనని తెలిపారు. కష్టపడి కాకుండ ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. మానవ అక్రమ రవాణాపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు. అపరిచిత వ్యక్తులను నమ్మిమోసపొవద్దన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలకు రక్షణకు షీటీమ్ అండగా ఉంటుందన్నారు. మహిళలకు ఎలాంటి సమస్య ఉన్న వెంటనే 8712667434కు ఫోన్ చేయాలన్నారు. సదస్సులో హెచ్ఎం సత్యవతి, ఉపాధ్యాయులు, సిద్దిపేట షీ టీమ్ బృందం కిషన్, ఎఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, ప్రవీణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ దేవాలయంలో పూజలు

**గజ్వేల్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):**
పోరాటాల గడ్డపై ఉద్యమించిన వీరపుత్రుడు, తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత మాజీ సిఎం కెసిఆర్ అని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా మొదటగా గజ్వేల్ పట్టణ శివారులో నల్లవాగు హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి చేరుకొని రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక ఇందిరాపార్కు చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌దే అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో కెసిఆర్ జన్మదినం సందర్భంగా పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అమరావతి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, వైస్ చైర్మన్ జకియొద్దీన్, డిసిసిబి డైరెక్టర్ జేజల వెంకటేష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు ఖాజా విరాసత్‌అలీ, మున్సిపల్ కౌన్సిలర్లు బబ్బూరి రజితగౌడ్, బాలమణి, అత్తెల్లి శ్రీనివాస్, బాకి స్వామి, ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, నవాజ్‌మీరా, గడియారం స్వామిచారి, అహ్మద్, కుర్రె మహేందర్‌రెడ్డి, ఎల్లేశం, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేష్, ఆకుల దేవేందర్, దుంబాల అరుణ భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

# రైతుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్రం పూర్తిగా విఫలం

### -సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ




నిరహార దీక్షకు సంఘీభావం ప్రకటించి మాట్లాడుతున్న పూజల హరికృష్ణ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను చిన్నచూపు చూస్తూ..వారి సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతుందని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తాలో శనివారం కిసాన్ కాంగ్రెస్ అధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దీక్ష చేపట్టిన వారికి అయన సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ స్పందించి రైతుల పంటలకు మద్దతు ధర ఇవ్వాలన్నారు. 2014 ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. రైతు రాజ్యం అని చెప్పే ప్రధాని మోడీ నేడు రైతులను రోడ్ల మీదికి తీసుకవస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, కిసాన్ సెల్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నాయిని నర్సింహ్మారెడ్డి, పూజల గోపికృష్ణ, అంజిరెడ్డి, మైపాల్‌రెడ్డి, కనకయ్య, ఎన్ఎస్‌యుఐ, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ చిత్ర పటానికి పాలాభిషేకం



మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**కొహెడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టాలని బీసీ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ తీర్మాణం ప్రవేశపెట్టగానే శాసనసభ ఏకగ్రీవంగా అమోదం తెలపడంతో హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మండల కేంద్రంలోని కొహెడలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అయన చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. బీసీ కులగణనపై మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ముందుండి నడిపించి అన్ని పార్టీలతో అమోదింప చేయడం సంతోషంగా ఉందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. అనాడు రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని నేడు బీసీ కులగణన బిల్లును అమోదింప చేయడంలో ముందుండి నడిపించారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గోరేట్యాల లక్ష్మణ్, చింతకింది శంకర్, వట్టిపెల్లి పద్మరెడ్డి, ముంజ తిరుపతి, బోయిని అశోక్, తూటి రాజిరెడ్డి, శనిగరం తిరుపతి, బందాల బాలకిషన్, గూడ స్వామి, చెన్నారెడ్డి, చుక్క శంకర్, సుధాకర్, శ్రీనివాస్, గాజుల రవీందర్, దయాకర్,లింగారెడ్డి, అంజయ్య, జంగీర్, పోచయ్య, వెంకన్న, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బిజెపి మండల అధ్యక్షుల నియామకం

### -వివరాలను వెల్లడించిన జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట జిల్లాలోని వివిధ మండలాలకు బిజెపి మండల అధ్యక్షులను నియమించినట్లు అ పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డి శనివారం తెలిపారు. సిద్దిపేట పట్టణ అధ్యక్షులుగా కోడూరి నరేష్, సిద్దిపేట అర్బన్ అధ్యక్షులుగా కొండపాక వరప్రసాద్, సిద్దిపేట రూరల్ అన్నసారం సురేష్‌గౌడ్, చిన్నకోడూరు సూరగోని శేఖర్‌గౌడ్, నంగునూర్ చౌడుచెర్ల వెంకట్రామిరెడ్డి, నారాయణరావుపేట పొన్నాల బాబు, రాయపోల్ రాజాగారి రాజుగౌడ్, దౌల్తాబాద్ సురుపుగాని భూపాల్‌రెడ్డి, హుస్నాబాద్ టౌన్ దొడ్డి శ్రీనివాస్, అక్కన్నపేట రామంచ మహేందర్‌రెడ్డి, హుస్నాబాద్ వెల్దండి రాజేంద్రప్రసాద్, చేర్యాల టౌన్ రచ్చ సంతోష్‌కుమార్‌లను నియమించినట్లు అ పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డి వెల్లడించారు.

## వక్ఫ్‌బోర్డు చైర్మన్, రాజ్యసభ సభ్యున్ని సన్మానించిన సర్దార్‌ఖాన్



వక్ఫ్‌బోర్డు చైర్మన్‌ను సన్మానిస్తున్న సర్దార్‌ఖాన్

**గజ్వేల్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా నియమితులైన అజ్మతుల్లా హుస్సేన్‌ను, రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన అనిల్‌కుమార్‌యాదవ్‌లను వారి నివాసాలలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్ కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్దార్‌ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు సముచిత స్థానం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కొడకండ్ల బాలు, గణేష్, అజీమ్, బాలాగౌడ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**గజ్వేల్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):**
గజ్వేల్ మండలం జాలిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓగా ఆర్.అభిషేక్, హెచ్ఎంగా పి.రాధికతో పాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బస్వరాజు, ఉపాధ్యాయులు భూపాల్‌రెడ్డి, వేమారెడ్డి, రాజేందర్, అజహర్, నాగేశ్వర్, నర్సింగరావు, అర్చన, ఉజ్వల, నర్సింలు, నగేష్, యాదగిరి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జాలిగామలో స్వయం పరిపాలన జరుపుకున్న విద్యార్థులు

## కర్ణాటక ప్రభుత్వానికి వీరశైవుల కృతజ్ఞతలు



జహీరాబాద్‌లో బసవేశ్వరుడి విగ్రహానికి పూజలు చేస్తున్న వీరశైవులు

**జహీరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
కర్ణాటక రాష్ట్రంలో విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడిని సాంస్కృతిక నాయకులుగా గుర్తిస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో బసవేన్న చిత్ర పటాలను విధిగా ఉండాలని ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆదేశించడం ఆనందంగా ఉందని వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షులు రాజశేఖర్ శెట్కార్, ప్రధాన కార్యదర్శి రేకుల్గి సుభాష్‌లు ఆనందం వ్యక్తం చేశారు. కర్ణాటక ప్రభుత్వం విశ్వగురు బసవన్న గౌరవార్థం సాంస్కృతిక నాయకులుగా ప్రకటించడం పట్ల పట్టణంలోని బసవ కాంప్లెక్స్‌పై ఉన్న అశ్వారూడ బసవేశ్వర మూర్తిని పూలమాలలు వేసి షట్కోన ధ్వజం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోటారు సైకిల్ ర్యాలీతో దత్తగిరి కాలనీ, రంజోల్‌లో గల విశ్వగురు బసవేశ్వరుడి విగ్రహాలకుపుష్పమాలలు సమర్పించారు. నిర్వహించారు. కార్యక్రమంలో సమాజ్ సభ్యులు బస్వరాజ్ మడపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓకు ఘనంగా వీడ్కోలు



ఎంపిడిఓకు వీడ్కోలు పలుకుతున్న అధికారులు

**సిర్గాపూర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
మండల అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న సుజాతను శనివారం అధికారులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఎంపిడిఓ సుజాతను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈజీఎస్, పంచాయితీ కార్యదర్శి సిబ్బంది, ఎంపిపి మైపాల్‌రెడ్డి, ఏపిఓ బసవరాజ్, అధికారులు ఆనంద్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 9న జాతీయ లోక్ అదాలత్

### -సీనియర్ సివిల్ జడ్జి సూరికృష్ణ




విలేఖరులతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సూరికృష్ణ

**జహీరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
మార్చి 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా పోలీసులు, న్యాయవాదులు, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి సూరికృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సూరి కృష్ణ మాట్లాడుతూ కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగాడుతూ తమ సమయాన్ని, డబ్బులను వృదా చేసుకోకుండా కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్‌లో బ్యాంకు కేసులు ఇరువర్గాల సమ్మతితో పరష్కరించుకోవాలని సూచించారు. సమావేశంలో న్యాయవాదులు సంతోష్ సాగర్, మాణిక్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో ఒక చరిత్రాత్మిక ఘట్టానికి శ్రీకారం చుట్టింది



మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో ఒక చరిత్రాత్మిక ఘట్టానికి శ్రీకారం చుట్టిందని డీసీసీ ఓబీసీ సెల్ అధ్యక్షులు డా॥ లక్కరసు సూర్యచంద్రవర్మ, టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కో-అర్డినేటర్ దాసరి రాజులు అన్నారు. బిసి కులగణనపై శాసనసభలో ఏకగ్రీవ తీర్మాణంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు సమీపంలో కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ అధ్వర్యంలో మహాత్మాజ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల్పరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనభాధమాషా ప్రకారం తమ వాటాను తమకు కల్పించాలంటూ బీసీ వర్గాలు దశబ్ధాలుగా చేస్తున్న డిమాండ్ల మేరకు రాష్ట్రంలో కులగణన చేపట్టాలని బీసీ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీర్మాణం ప్రవేశపెట్టగానే శాసనసభ ఏకగ్రీవంగా అమోదం తెలపడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కులగణన చేపట్టడానికి తీర్మాణం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డికి బలహీన వర్గాల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో బీసీలకు తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, ఎన్ఎస్‌యుఐ నాయకులు వెంకటి, ప్రసాద్, కుమార్, కీర్తన, దిలీప్,శశి, నగేష్, కొండలవాడి సతీష్, పిల్లి మహేష్, బైరి సాయి చరణ్, మొగిలి రాకేష్, చెక్కిల్ల తరుణ్‌గౌడ్, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్బుబిళ్ళపై కెసిఆర్ చిత్రాన్ని చిత్రించిన రామరాజు

**గజ్వేల్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):**
రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదినం సందర్భంగా గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి రామరాజు శనివారం సబ్బుబిళ్ళపై కెసిఆర్ చిత్రాన్ని చిత్రించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటుకు ముఖ్య కారకులు కెసిఆర్ అని, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. గత పది సంవత్సరాల నుండి పది రకాలుగా కెసిఆర్ భారీ చిత్రాలను చిత్రించానన్నారు.



సబ్బుబిళ్ళపై కెసిఆర్ చిత్రం